ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 9TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 164 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 164 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

**బంగారు పతకం సాధించేలా శిక్షణకు హామీ**




## గోదావరితో హైదరాబాద్ నీటి
# గోస తీరుస్తాం

**ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం**
**ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు**
**మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం**
**మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి**
**తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం**
**గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8:**

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు– సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన





## కేంద్రం కావాలనే యూరియా
# కుట్రలు

**బిజెపితో బిఆర్ఎస్ లోపాయకారి మద్దతు**
**రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం**
**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**
**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్**



**హైదరాబాద్,సెప్టెంబర్8:**

కేందప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8:**

తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో



## అందుబాటులోకి కోకాపేట్
# నియోపోలీస్ ట్రంపెట్



**ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8:**

కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ– కంపెనీలు


## దసరా సెలవులు ప్రకటించిన
# ప్రభుత్వం..



2లో..

## నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

**ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం**



2లో..

## తుమ్మిడిహట్టి వద్ద
# ఆనకట్ట నిర్మాణం



**డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్ సెప్టెంబర్ 8:**

తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు– మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు

మిగతా 2లో..

## గోదావరితో హైదరాబాద్ నీటి

# గోస తీరుస్తాం

గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ ఢిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే

వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## కేంద్రం కావాలనే యూరియా

# కుట్రలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని

విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు- ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

**హైదరాబాద్ సెప్టెంబర్ 8:**

: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.

అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా..

ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కెసిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్ 8:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల

గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళు తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.



## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

## అందుబాటులోకి కోకాపేట్

# నియోపోలీస్ ట్రంపెట్

తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

## మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

హైదరాబాద్,సెప్టెంబర్ 8: మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు- రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

## దసరా సెలవులు ప్రకటించినప్రభుత్వం..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ (సోమవారం) ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, తెలంగాణలో దసరా పండుగ అత్యంత ఘనంగా జరుగుతుంది. దేవీ నవరాత్రుల కోసం హైదరాబాద్ నగరంలోని పలు వీధుల్లో అమ్మవారి విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తారు. 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. బతుకమ్మ ఆట,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇక, ఈ ఏడాది దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ప్రాంతాలను బట్టి పండుగ జరుపుకునే తేదీలో తేడా ఉంటుంది.

## తుమ్మిడిహట్టి వద్ద

# ఆనకట్ట నిర్మాణం

సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క-సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు- తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ- లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

### బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 8: మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-08 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని అన్నారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదాన సేవలు అభినందనీయం



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అంబేద్కర్ సెంటర్ వద్ద అమీనాపురం గ్రామానికి చెందిన చిన్నారి దేవరకొండ సాయి మాద్విక (6 సం") పుట్టినరోజు సందర్భంగా సేవే మార్గం ప్రేమే లక్ష్యంగా మానవత దృక్పథంతోని అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసి పలువురు హర్షం వ్యక్తం చేశారు. అన్నదాత గ్రహీతలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని దీవించారు.

# ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేసిన సిఐటియు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



ఈనెల 25న ఎన్టిపిసి రామగుండం/తెలంగాణలో ఎన్టిపిసి ఉన్నత స్థాయి కమిటీ అయిన జాతీయ ద్వైపాక్షిక కమిటీ (ఎన్బిసి) కి యూనియన్ ప్రతినిధులుగా పంపించడానికి, స్థానికంగా గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం ఎన్నికల్లో పోటీ చేయడానికి సిఐటియు అనుబంధ ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి మరియు అడిషనల్ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) అయినా శ్రీ బిజోయ్ కుమార్ సిగ్ధర్ గారికి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. నామినేషన్ పత్రం సమర్పించిన వారిలో యూనియన్ అధ్యక్షులు ఎన్ బిక్షపతి కార్యనిర్వాహక అధ్యక్షులు ఈదునూరి భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈ రాజేశ్వర్, కోశాధికారి జి భిక్షపతి, కార్యదర్శి రాసపల్లి కుమార్, ఆర్ వీరయ్య ఐ గణేష్ ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయి 213 మంది ఓటర్లు ఉన్నారు. ఏ యూనియన్ కైతే 60 శాతం ఓట్లు వస్తాయో ఆ యూనియన్ నుండి ఇద్దరు ప్రతినిధులు ఎన్బీసీకి హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఎవరికి 60% ఓట్లు రాని పక్షంలో మొదటి రెండు యూనియన్లకి చెరొక ప్రతినిధిని పంపే అవకాశం ఉంటుంది. అలాగే 15% పైగా ఓట్లు కనక వస్తే ఆ యూనియన్ల కి స్థానిక రిప్రజెంటేటివ్ యూనియన్లుగా గుర్తింపు ఉంటుంది. కావున ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఈ ఎన్నికల్లో ఉద్యోగులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అవినీతి, లంచగొండి నాయకులకు బుద్ధి చెప్పి నీతి, నిజాయితీగా పనిచేస్తున్న ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ని గెలిపించవలసిందిగా ఉద్యోగులకు విజ్ఞప్తి చేసారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్**
**వికలాంగుల హక్కులు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ ముట్టడి**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్**

సాధారణ అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు రూ.6వేలు పెన్షన్, వృద్ధులు, వితంతు ఒంటరి మహిళలకు రూ.4వేలు ఇతర రుగ్మతలు ఉన్న వారికి రూ.15 వేల పింఛన్ పెంచి ఇస్తామని చెప్పిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ డిమాండ్ చేశారు కలెక్టరేట్ ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో సోమవారం చలో కలెక్టరేట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, సీపీఐ, ఏఐటీయూసీ ఇతర ప్రజాసంఘాలు సంఘీభావం ప్రకటించి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు గాని హామీలు ఇచ్చి నేటికీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు వికలాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, నరేష్, నారాయణరెడ్డి, మైసయ్య, కడారి సునీల్, పల్లె బాబు, జోగు రాజయ్య, శ్రీనివాస్ తోపాటు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన వి. గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ఏ. పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని, తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ స్కూల్ హెడ్మిసెస్ ఆశాలతా మేడంకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఎన్నో వేల మంది విద్యార్థులకు విద్యానందిస్తూన్నారు ఈ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా విద్యాశాఖ సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఆశాలత మేడంకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చి సత్కరించింది. జిల్లా విద్యాధికారి మాధవి , జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ట్రస్మా నాయకులు అభినందించారు

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**టీచర్స్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-08 అక్షరం న్యూస్**

తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని , ఒక టీచర్ ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. మన జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పీ సీఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫిజియోథెరపీ డే.

**-సూపరింటెండెంట్ డా శ్రీధర్**

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ :8 అక్షరం న్యూస్**

ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా హాస్పిటల్ లో డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యం లో ఫిజియోథెరపీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ ఉపయోగాలు మరియు దాని ప్రాముఖ్యతని వివరించడం జరింగింది. ఈ సందర్భంగా ఫిజియోథెరపీస్టులు డా. శ్రావణి, డా. మౌనిక మరియు డా. అయేషా సిద్ధికి లను సన్మానించడం జరిగింది.గత సంవత్సర కాలం గా ఫిజియోథెరపీ సేవలు గణనీయంగా పెరిగాయి. గౌరవకలెక్టర్ గారి మరియు %మీూా% విజయరమన రావుప్రత్యేక చొరవ మరియు పర్యేక్షణ వల్ల ఆధునిక పరికరాలు అందుబాటులో కి వచ్చాయి. గతంలో నెలకి 200 పేషంట్స్ కి సేవల అందించే హాస్పిటల్ ఇప్పుడు నెలకి 600 కి పెరిగాయి.కాబట్టి ప్రజలు ఈ ఆధునిక పరికరాలు మరియు సేవలు వినియోగించుకోగలరని సూపరింటెండెంట్ డా శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.




# ఆర్చరీ చికితకు ప్రభుత్వం తరుపున పూర్తి శిక్షణ అందిస్తాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహిళా ఆర్చరీ ఛాంపియన్ తానిపర్తి చికిత**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళాగా రికార్డు సృష్టించిన పెద్దపల్లి వాసి అయిన చికితను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా చికితను అభినందించారు సీఎం రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్స్ లో పతకం సాధించేలా చికితకి ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచల రాజేందర్ రావు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ

## మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**
ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఘనంగా నిర్వహించుకోనున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని నామ అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని నామ తెలిపారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు.

# లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి**

**ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**




**ఖమ్మం, సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**

లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు. రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పొరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.
పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహశీల్దార్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా అమలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు**

**స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**
స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యా శాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, డర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, వైద్య, ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దిగుమతుల సుంకాన్ని రద్దుచేసి రైతులకు ఉరి బిగిస్తున్న మోడీ ప్రభుత్వం

**రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్**

**ఖమ్మం, సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**
దిగుమతులు సుంకాన్ని 11 శాతం శాతం తగ్గించి మోడీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి ఉరిబిగుస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపణ,చేశారు సోమవారం వెంకటాయపాలెం గ్రామంలో శ్రీరామనేని కృష్ణ మోహన్,అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యూరియా కొరతతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న రైతులకు సంపూర్ణంగా యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారి విమర్శించారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్,ద్వారా పెసరా ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయటం వల్ల పెసరధాన్యం రైతులు దళారీల చేతిలో బలి, గావటమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెసరధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు దెబ్బల వెంగళరావు, బానోత్ సోమ్లా, ఎడ్లపల్లి శివరామ, సరేకృష్ణ, బానోతు రంగా, శ్రీరాము నేని కృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత



ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ
అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# 10న జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా సదస్సు జయప్రదం చేయండి

**రైతు సంఘాల పిలుపు**

**ఖమ్మం, సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**
వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గుణపాఠం చెప్పేందుకు ఈనెల 10 తారీఖున ఉదయం 10 గంటలకు, ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో, ఎస్ కేఎం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే జిల్లా రైతుల సదస్సు ను జయప్రదం చేయాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు దొండపాటి రమేష్, మరీదు నాగేశ్వరరావు, మాదినేని రమేష్, కోలేటి నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం మాస్ లైన్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దిగుమతులు సుంకం 11% రద్దు చేయడం వల్ల భారతదేశ రైతాంగం ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్ట పెట్టేందుకు కేంద్రం ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ సంక్షోభ సంస్కరణ ఎండ కట్టేందుకు ఖమ్మం జిల్లా రైతాంగం చైతన్యంతోని సమరశీల పోరాటాలకు సమయుత్వం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 10న జరిగే సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా సదస్సుకు. ఎస్ కేఎం జాతీయ నాయకులు పశ్య పద్మ, భాగం హేమంతరావు ,పోతినేని సుదర్శన్ కెచ్చల రంగయ్య, వి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు వారు తెలిపారు.

# పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి

**పంటలను ధ్వంసం చేసే చర్యలను మానుకోవాలి**

**పోడు వ్యవసాయం గిరిజనుల హక్కు..మళ్ళీ దుంపలు తినే స్థితికి తీసుకురాకండి**

**సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పోడుపట్టాలు ఇవ్వాల్సిందే**

**వలస ఆదివాసీల జిల్లా పౌరులుగా గుర్తించి ధ్రువపత్రాలు అందించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**

**వేలాదిగా తరలివచ్చిన పోడురైతులు, వ్యవసాయ కార్మికులు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పెదాలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పెదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు లాభాలవాటా ను వెంటనే ప్రకటించాలి..

**.. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణి రాంసింగ్**



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్)** సింగరేణి సంస్థలో గడిచిన ఆర్థిక సం.లో 2024-2025 సింగరేణికార్మికులు 72మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 69.06 మిలియన్ టన్నుల బొగ్గుఉత్పత్తి సాధించి 96% టార్గెట్ ను చేరుకొని రికార్డుస్థాయి ని నమోదు చేశారని కానీ నేటికీ సింగరేణి కార్మికులకు లాభాల వాటాలు కేటాయించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం మాని వెంటనే వాటాను బోనస్ గా చెల్లించాలని యాజమాన్యాన్ని సింగరేణి లేబర్ యూనియన్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణిరామ్ సింగ్ డిమాండ్ చేశారు. పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి కార్మికులకు లాభాల వాటాపై తక్షణమే ప్రకటన చేయాలని 40% లాభాల్లో బాగస్వామ్య వాటాను కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించి చెల్లించే తేదీని సైతం ఖరారు చేయాలని సింగరేణి కాలర్స్ లేబర్ యూనియన్ టి ఎన్ టి యు సి నాయకులు సింగరేణి సి అండ్ ఎండి కి సూచించారు. ఇటీవల సంస్థ లో ఏర్పాటైన నూతన ట్రాన్స్ఫర్ పాలసీ రద్దు,సొంత ఇంటిపథకం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు లేదా పర్మినెంట్ చేయాలని, నూతన బొగ్గు గనులను వెంటనే ప్రారంభించాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలన్నారు.

## గొడిసెల శ్రీహరి కవితకు ప్రసంశ పత్రం




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 08( అక్షరం న్యూస్)** బిర్లా సైన్స్ మ్యూజియం. భాస్కర అడిటోరియంలో మహాకవుల జయంతోత్సవం. జాతీయ కవి సమ్మేళనం. మాతృధార కవితల సంకలనం పుస్తకం నంది సిద్ధారెడ్డి కవి. రచయిత. నేటినిజం పత్రకా ఎడిటర్ కవి చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఇందులో అమ్మ మీద రాసిన కవులకు పురస్కారాలు అందచేశారు.ఇందులో గొడిసెల శ్రీహరి గారికి ప్రశంస పత్రం. మాతృధార పుస్తకాన్ని బహుమతిగా కేంద్రాసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కవి. రచయిత ఉమ మహేశ్వరావు. రిటైర్డ్ ఐ జి ఇక్బల్. కవి. రచయిత పొట్లూరి హరికృష్ణ గార్లు కలిసి అందచేశారు. ఇందులో వివిధ రాష్ట్రాల కవులు తమ కవితాలను వినిపించారు.

## ఘనంగాఅంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం




**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని ఐదవవార్డుగండిమాసానిపేటలో సో మవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినో త్సవాన్ని ఘనంగా జరుపుకున్నారుఈ సం దర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించా రు అనంతరం వయోజన నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపె ట్టిన ఉల్లాస్ పథకం గురించి గ్రామస్తులకు వివరించారు ఈకార్యక్రమంలో పాఠశాలహె డ్మాస్టర్ మండల విద్యాధికారి లింగాపురం రాజులు ఉపాధ్యాయులు వెంకటరమణ సాయిలు రాధిక సంజీవులు ఆనంద్ రేణు క వెంకటయ్య సుభాష్ తదితరులు విద్యా ర్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడు సిపిఐ అగ్రనేత సురవరం సంస్మరణ సభ

**హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ పాషా కోరారు.

## జిల్లాఉత్తమఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా కలెక్టర్ : ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వే డుకలను ఘనంగానిర్వహించారుఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశి ష్ సాంగ్వన్ హాజరయ్యారు 41మందిజిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా వారిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు సి హెచ్ అంజిరెడ్డి బాన్సువాడ సబ్ కలెక్టర్ కి రణ్మయి జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర నా యక్ గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి ఆర్డిఓ వీణ జిల్లా విద్యాశాఖ అధికారిఎస్ రాజు తదితరులుజిల్లా విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయు లు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం.



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్:** జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి టి .విజయ్ కుమార్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పైన పోలింగ్ స్టేషన్ ముసాయిదా జాబితా ఓటర్ల ముసాయిదా జాబితా వివరణ పార్టీ నాయకులకు అందించి వాటిపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపాలని వారికి కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ల దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పింగిలి రమేష్, బిజెపి పార్టీ నాయకులు ఎస్ సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వి .పరశురాములు, సిపిఐ పార్టీ కార్యదర్శి లింగంపల్లి అన్వేష్, బీఎస్పీ నాయకులు దాసరపు మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య హాస్పిటల్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 08/అక్షర న్యూస్:** జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్ పైన దాడి చేసి వస్తువులను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పట్టణాల్లోని ఆదిత్య హాస్పిటల్ కు ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు బొమ్మిడేని సాయి అనే వ్యక్తి చేతికి గాయం అవడంతో హాస్పటల్ కు వచ్చాడని, వైద్యులు చికిత్స అందిస్తున్న సమయంలో సాయి అన్న బొమ్మిడేని అజయ్ హాస్పిటల్ కి వచ్చి మా తమ్ముడిని గాయం చేసింది ఎవరు అని చెప్పి హాస్పిటల్లో ఉన్న ఈసీజీ మెషిన్ , ఫర్నిచర్ హాస్పిటల్ యొక్క ఫ్లెక్సీ ని ధ్వంసం చేసి డ్యూటీలో ఉన్న డాక్టర్ పై బూతులు తిట్టి బెదిరించి రెండు లక్షల విలువైన వస్తువులను ధ్వంసం చేశాడని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్08/అక్షరం న్యూస్:** ఇల్లందకుంట మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు, మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడేం శ్రీనివాస్, మండల మాల యూత్ అధ్యక్షులు గొట్టి రాజశేఖర్ ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు, శ్రీనివాస్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు జీవో 99 రద్దుచేసి రోస్టర్ పాయింట్ 22 నుండి ఒకటవ రోస్టర్ పాయింట్ గా సవరించాలని సూచించిన కానీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మాలల పక్షాన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ నెల 11నుంచి రాజస్థాన్ జోధ్ పూర్‌లో...
# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

– జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు
– దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం

కరీంనగర్/హుజురాబాద్/ సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్: జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్దిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారనిచెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.



# వెల్దిమోడల్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08:**
మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో విద్యార్థులు సోమవారం స్వయం పరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలువురి మన్ననలను పొందారు. అలాగే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంతో పాటు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించ సంకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా ఎంపికయిన కందగట్ల గణేష్ ను ఎంఈవో రఘునందన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు జయశ్రీ రుద్రమదేవి, మల్లం శ్రీధర్, వినీల, సౌజన్య ప్రియ, కట్టా రాజు, పార్వతి, ధారం శ్రీను,వహనా సుల్తానా, విజయ, మోహన్ రావు, శశికుమారి, రవి. మాలతి, అతిత, సురేఖ, వసంతమాదురి. రేణుక.వాసుదేవ్, రామకృష్ణ స్వామి, రాజయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో బిజెపి నాయకుల పర్యటన



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి మరియు బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా బోదెల గ్రామానికి విచ్చేసిన నాయకులకు బిజెపి కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి మరియు నల్ల మనోహర్ రెడ్డి మొట్టమొదటిసారి మండలానికి విచ్చేసిన నాయకులకు పలువురు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ప్రతి కార్యకర్త ఎన్నికలకు సమయక్తం కావాలని ఈసారి ఎన్నికల్లో 22 గ్రామాలలో కాకుండా మండల పరిషత్తు జిల్లా పరిషత్ లో బిజెపి జెండా ఎగరవేయాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని తప్పకుండా కార్యకర్తలకు అండగా నాయకులు ఎల్లవేళలా ఉండాలని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఇలాంటి ఆపద వచ్చిన వెన్నంటి ఉండి సమస్య పరిష్కరిస్తామని అదేవిధంగా ప్రజలంతా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై విసుకు చెందారని ప్రజలంతా బిజెపి వైపు చూస్తా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం మనదే అని స్థానిక సంస్థల్లో మన సత్తా ఏమిటో చూపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి దాత రాకేష్ పాటు గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:**






కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపి కైన ఉపాధ్యాయులకు ఎల్లారెడ్డి ఆర్డిఓ పా ర్థసింహారెడ్డి మండల విద్యాధికారి ఎం రా జులతో కలిసి శాలువాలు కప్పి పూలమా లతో ఘనంగా సన్మానించారు సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠ శాల/కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యా య దినోత్సవ కార్యక్రమానికి ఆయన ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భం గా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సురేష్ గౌడ్ స్కూల్ అసిస్టెంట్ మత్తమాల ఎంరాధిక స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గండిమాసానిపేట్ కే సంధ్య ఎస్ జి టి కళ్యాణి మొహమ్మద్ గులాం షాకీర్ ఎస్ జి టి మీసాన్ పల్లి సవాయి సింగ్ ఎస్ జి టి ఎంపీపీఎస్ కొత్తపల్లి శివకుమార్ ఎస్ జి టి ఎంపీపీఎస్ సోమార్పేట్ విజయ్ కుమార్ ఎస్ జిటి జిల్లా పరిషత్ హైస్కూల్ అడవి లింగాల వినయ్ కుమార్ ఎస్ జిటి ఎంపీపీ ఎస్ మాచాపూర్ గాంధీ పిజిటి ఆదర్శ పాఠ శాల ఎల్లారెడ్డి స్రవంతి సిఆర్ టి కేజీబీవీ ఎ ల్లారెడ్డిలను ఘనంగా సన్మానించారు వీరి తోపాటు పదవి విరమణ పొందిన ఉపా ధ్యాయులను సన్మానించారు

# బిఆర్ఎస్ ఫ్లెక్సీ ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి
## గ్రామ శాఖ అధ్యక్షుడు బినవే నా పరశురాములు




**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 08 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో బిఆర్ఎస్ ఫ్లెక్షిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేశారని ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన రూప్ నారాయణపేట గ్రామ శాఖ అధ్యక్షులు బి పరశురాములు పేర్కొన్నారు కొంతమంది ఫ్లెక్సీలు పెట్టడం జీర్ణించుకోలేకపోతున్నారని ఏదైనా ఉంటే స్టేట్ గా మాట్లాడాలి తప్ప ఇలాంటి అర్ధరాత్రి ఫ్లెక్సీలు చింపడం సరి అయినటువంటి పద్ధతి కాదని అన్నారు

# ఉత్సాహంగా ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

**జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం.**

**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.-ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్**







**కరీంనగర్/ జమ్మికుంట/సెప్టెంబర్08/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు సోమవారం రోజున ఉత్సాహంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో అనేక ప్రయోజనాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి బాలికలు అండర్ 14 , 17 విభాగాలలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, ప్రేమలత, వివిధ పాఠశాల పి టి లు పాల్గొన్నారు.




# ఇల్లందకుంట రామాలయ కమిటీ చైర్మన్ రామారావుకు ఘన సన్మానం

**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 08/అక్షరం న్యూస్:**
అపర భద్రాద్రి ఇల్లందకుంట సీతా రామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావును తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్..శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ గా రామారావు చక్కటి సేవలు అందిస్తున్నారని భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో రామారావును భాస్కర్, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హన్మకొండ ఆర్ ఎంపీల జిల్లా అధ్యక్షులు నాగుర్ల సంతోష్, హింగే రవీందర్ ,నాగుర్ల చిన్న వీరన్న, లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామ గౌడ కుల బంధువుల సమావేశం

## మడిపల్లి మల్లేష్ న సత్కరించిన నాయకులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం సోమవారం ఎన్టిపిసి రామకృష్ణ థియేటర్ పక్కన గౌడ సంఘం ఆఫీస్ లో అధ్యక్షులు మడ్డి రాజా బాపు గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒకటవ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘం యొక్క సమస్యలు తెలుసుకుని గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో గౌడ సంఘం యొక్క సమస్యలు పరిష్కారం చేసేలా కృషి చేస్తానని మల్లేష్ అన్నారు మేడిపల్లి బస్టాండ్ ప్రక్కన ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం కూడా కృషి చేస్తానని మడిపెల్లి మల్లేష్ హామీ ఇచ్చారు అనంతరం గౌడ సంఘము ఆధ్వర్యంలో మడిపెల్లి మల్లేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు మడ్డి చంద్రయ్య గౌడ్, మడ్డి బాబుగౌడ్,మడ్డి రఘు గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్,మడ్డీ వినయ్ గౌడ్ ,మడ్డి శంకర్ గౌడ్,మడ్డి శ్రీధర్ గౌడ్,బోలగం రవీందర్ గౌడ్,బొలగం అనుదీప్ గౌడ్,సింగర్ శ్రీనివాస్ గౌడ్, సింగం శంకర్ గౌడ్, సింగం సతీష్ గౌడ్, సింగం రాజబాబు గౌడ్, సింగం శంకర్ స్వామి, గౌడ్, సింగం నారాయణ గౌడ్,గడ్డం చంద్రయ్య గౌడ్,గడ్డం వెంకట్ స్వామి గౌడ్,గడ్డం మని గౌడ్, పులి లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** దేశ అభివృద్ధి కి, ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.



కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు నయనాదేవి, చంచల్, అనిత, స్టాఫ్ నర్స్ రాధిక మరియు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంతగ్గించండి

## ప్రాణాలు రక్షించుకోండి

**జిల్లా ఎస్పీ: ఎం రాజేష్ చంద్ర**

**బిప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు**

**బినిబంధనలు ఉల్లంఘించిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చలానాలు**

**బిజిల్లాలో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన నిబంధనలు**



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:** వాహనదారులు తమ వాహ నాలవేగాన్ని తగ్గించి తమ విలువైన ప్రాణా లతో పాటు ఇతరుల ప్రాణాలను రక్షించుకోవాలని జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు సోమవారం జాతీయరహదారిబి44 సదాశి వనగర్ అయ్యప్పఆలయసమీపంలోసోమ వారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ తో కలి సి స్పీడ్ లేజర్ గన్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల ప్రా ణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏ ర్పాట్లు చేస్తున్నామని నిబంధనలు ఉల్లం ఘించిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చలనాలు జారీ చేస్తామని అన్నారు జిల్లా లో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన నిబంధనలఅమలుఫలితంగాఈ సంవత్స రం రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు ఆగస్టు2024 వరకు జి ల్లాలో మొత్తం188 రోడ్డుప్రమాదాలు చోటు చేసుకోగా 2025 ఆగస్టునాటికి ప్రమాదాల సంఖ్య145 కి తగ్గించగలిగామని అన్నారు అదేవిధంగా మరణాలు 197 నుండి 153 కి తగ్గాయని తెలిపారు

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆ ధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలోని గాంధీచౌక్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నా యకులు మాట్లాడుతూ కేంద్రంలోని భారతీ య జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మ ల సీతారామన్ ల సంయుక్త నిర్ణయం మేర కు పేద ప్రజలకు నిత్యవసర వస్తువులతో పాటు రైతులు లబ్దిపొందే ఆటోమొబైల్ రం గంలోని వస్తువులపై కూడా జిఎస్టినీ తగ్గిం చారనిఅన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క భా రతీయుడి హెల్త్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూ రెన్స్ ను తప్పనిసరి చేస్తూ వీటిపై ఉన్న జీ ఎస్టీని పూర్తిగా తొలగించారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులుమర్రి బాల కిషన్ బత్తినిదేవేందర్ బిజెపిమండల అధ్య క్షుడు పెద్దడ్ల నర్సింలు పట్టణ అధ్యక్షుడు రాజేష్ ప్రధాన కార్యదర్శి కుచలకంటి శంక ర్ ఉపాధ్యక్షుడు వంగపల్లి కాశీ విశ్వనాథ్ మాజీ పట్టణ అధ్యక్షుడు కుచలకంటి సతీ ష్ నక్క గంగాధర్ పులి రమేష్ గజానంద్ పాల్గొన్నారు

# క్రీడా పోటీలకు రావాలని జిల్లా ఎస్పీకి ఆహ్వానం

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** 14వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరగనున్న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్,పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షామియుద్దీన్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు.కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎస్పీకి పోటీల గురించి వివరించి పోటీల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని ఆహ్వానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందులో భాగంగా జిల్లాలో క్రీడలు,క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంలో జిల్లా స్థాయి ఎంకరేజ్మెంట్ బెంచ్ ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

జెల్లారాజేష్,కెడం లారెన్స్ లు ఎస్పీ ని కలిసిన వారిలో ఉన్నారు.

# తండ్రిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు: 10వేల జరిమానా



**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 8/ అక్షరంన్యూస్:** తండ్రిని హత్య చేసిన కేసు లో కుమారుడికి జీవిత ఖైదుతో పాటు పది వేల జరిమానా విధిస్తూ కామారెడ్డి జిల్లా ప్ర ధాన న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆర్ వర ప్రసాద్ సోమవారం తీర్పు విలువరించారు వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట మండల కేం ద్రంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన జా నకంపల్లి విట్టల్ కు ఇద్దరుకుమారులు ఇద్ద రుఒకేఇంట్లో వేర్వేరుగానివాసం ఉంటున్నా రు తేదీ15 బి3బి 2021న రాత్రి అన్నం విష యంలో గొడవ జరిగింది మృతుడి కుమా రుడైన సంగమేశ్వర్ తండ్రి చెంపపై కొట్టి రే పటి వరకునీ అంతచూస్తానని తండ్రిని బె దిరించాడు మరుసటి రోజు తెల్లవారు జా మున తండ్రి విట్టల్ గాఢ నిద్రలో ఉండగా రుమాలతో అతని మెడ చుట్టూ బిగించి లాగడంతో తండ్రి మృతి చెందాడు నిజాన్ని దాచి పెట్టేందుకు అదే రుమాలుతో మెడకు దూలానికి కట్టి వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించాడు మృతుడి కుమార్తె అమితి బోయిని కవిత (34) తన తండ్రిని చంపి ఆ త్మహత్యగా చిత్రీకరించారని అప్పట్లో నాగి రెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యా ప్తు ప్రారంభించారు సాక్షులను విచారించిన పోలీసులు సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు సాక్షు లను విచారించిన మీదటనిందితుడు నేరం చేసినట్లుగా నిర్ధారణ అయినందున సోమ వారం జిల్లా న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆ ర్ వరప్రసాద్ నిందితుడికి జీవిత ఖైదు తో పాటు పదివేల జరిమానా విధించారు కేసు ను చాకచక్యంగా చేదించినఅప్పటి సీఐ రా జశేఖర్ నాగిరెడ్డిపేట ఎస్సై రాజయ్య ప్రస్తు త ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి నాగిరెడ్డిపేట ఎ స్సై భార్గవ్ గౌడ్ కోర్టు లిజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్ఐ రామేశ్వర్ రెడ్డి సిడిఓ సాయిలు ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/8 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:** పటిష్టమైన నాయకత్వంతో పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా జనహిత పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. గాంధీ భవన్లో జరిగిన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు పాల్గొన్న హాజరైన ఆయన మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్ గా నియామకమై ఏడాది అయిన సందర్భంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు ప్రజల గుండెల్లో పదిలమైన స్థానం సంపాందించుకున్న ప్రజా నాయకుడని ప్రతి కార్యకర్తకు అందుబాటులో పార్టీ ని బలోపేతం చేస్తున్న కృషివల్ల రాష్ట్రంలో పార్టీ ఇంకా బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైబాపు జైబీమ్ జైసంవిదాన్ నాయకులు ప్రమోద్ కుమార్, సంవిదాన్ బచావ్ మెంబర్ ఏనుగుల అర్జున్రావు తదితరులు పాల్గొన్నారు.

# యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులతో ప్రయోజనమెంత?




యాడ్-ఆన్ క్రెడిట్ కార్డుల వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలూ ఉంటాయి. వాటిని ఎలా వాడుతున్నామనే దానిపై అది ఆధారపడి ఉంటుంది.ప్రైమరీ క్రెడిట్ కార్డు ప్రయోజనాలను కుటుంబంలోని ఇతర సభ్యులకూ అందించేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్రను మెరుగుపర్చుకోవచ్చు. కొత్తవారికి, పరిమిత యాక్సెస్ ఉన్న వాళ్లకు క్రెడిట్ ఉత్పత్తులను పరిచయం చేయడానికీ ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి.అర్హత లేకపోయినా..ఇంట్లో జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు ఉండే అర్హతలు క్రెడిట్ కార్డు పొందడానికి సరిపోకపోవచ్చు. అలాంటప్పుడు ఈ యాడ్-ఆన్ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయి. ఒక్కరికి క్రెడిట్ కార్డు ఉంటే.. దాని ఆధారంగా ఇతరులకూ కార్డులు జారీ చేస్తారు. ఇంట్లో నిత్యావసరాలు, అత్యవసర ఖర్చులకు వాటిని వాడుకోవచ్చు. అలాగే వారి క్రెడిట్ హిస్టరీని మెరుగుపర్చుకోవచ్చు.అధిక క్రెడిట్ లిమిట్..యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులు తీసుకునేవారికి కొన్ని సంస్థలు అధిక ప్రయోజనాలను ఆఫర్ చేస్తుంటాయి. క్రెడిట్ పరిమితి పెంచటం, అధిక రివార్డు పాయింట్ల వంటి లాభాలు ఉంటాయి. అలాగే ప్రైమరీ కార్డుపై ఉండే ప్రయోజనాలన్నీ యాడ్ ఆన్‌లకూ వర్తింపజేస్తారు. ఫలితంగా వాటిని ఉపయోగించేవారూ క్యాష్‌బ్యాక్, రాయితీలు, రివార్డు పాయింట్ల వంటి ప్రయోజనాలను పొందొచ్చు.ప్రైమరీ కార్డుదారులకు.. యాడ్-ఆన్ కార్డులతో చేస్తున్న ఖర్చులను పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుంది. ఫలితంగా ఇంట్లోవాళ్ల వ్యయాలపై పరిమితి విధించి కార్డు దుర్వినియోగాన్ని అరికట్టొచ్చు.ఈ కార్డుల బిల్లు చెల్లింపులకూ ప్రైమరీ కార్డుహోల్డరే బాధ్యుడు. యాడ్-ఆన్ కార్డు వాడుతున్నవారు వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేసినా.. ఆ ప్రభావం ప్రైమరీ కార్డు ఉపయోగిస్తున్నవారిపై ఉంటుంది. వారి క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుంది. బకాయిలు పేరుకుపోయినా.. ఎగవేతలు నమోదైనా.. అది ప్రైమరీ కార్డుదారుడి రుణ అర్హతలను దెబ్బతీస్తుంది.యాడ్-కార్డులపై విచ్చలవిడిగా ఖర్చు చేస్తే అది ప్రైమరీ కార్డుదారుడికి తలకు మించిన భారంగా మారే ప్రమాదం ఉంది. బిల్లు సకాలంలో చెల్లించలేకపోతే.. అధిక వడ్డీ భరించాల్సి వస్తుంది.వార్షిక రుసుములు..కొన్ని సంస్థలు యాడ్-ఆన్ కార్డులపై ప్రత్యేక రుసుములు విధిస్తుంటాయి. వార్షిక ఫీజుతో పాటు ఇతరత్రా రుసుములు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కార్డుకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎలాంటి రుసుములు ఉంటాయో ముందే అడిగి తెలుసుకోవాలి. లేదంటే క్రెడిట్ కార్డుల నిర్వహణ భారంగా మారుతుంది.ఎలాంటి సమస్యలు రాకుండా.. యాడ్-ఆన్ కార్డుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే కార్డుదారుల మధ్య సమన్వయం ఉండాలి. ఖర్చులపై పరిమితి, పర్యవేక్షణ, సకాలంలో చెల్లింపుల వంటి చర్యలు తీసుకోవాలి.

# బిజినెస్

## కరెంట్ ఖాతా లోటు 1 శాతమే!




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశ కరెంట్ ఖాతా లోటు (సీఏడీ), అంచనాల కంటే తక్కువగా జీడీపీలో 1 శాతానికే పరిమితం కావొచ్చని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది.మూలధన పెట్టుబడులు పటిష్ఠంగా ఉండటం, సరిపడా విదేశీ మారకపు నిల్వలు, తక్కువ విదేశీ రుణాలు కలిసి రానున్నాయని పేర్కొంది. ఈ సానుకూలతలన్నీ విదేశీ రుణాల సమతౌల్యానికి చేదోడుగా నిలుస్తాయని తెలిపింది. ఈ ఏడాది రేట్ల కోత ఉన్నందున, డాలరు బలహీన పడటమూ భారత ఆర్థిక వ్యవస్థకు కలిసి వస్తుందని తెలిపింది. ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, 2023-24లో కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) అంచనాలను జీడీపీలో 1 శాతానికి గోల్డ్‌మన్ శాక్స్ సవరించింది. జీడీపీలో 1.3 శాతంగా కరెంటు ఖాతా లోటు ఉండొచ్చని సంస్థ గతంలో అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కూడా కరెంటు ఖాతా లోటు అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి సంస్థ తగ్గించింది. 2024లో చమురు ధర బ్యారెల్‌కు 81 డాలర్ల వద్దే ఉంటుందన్న అంచనాలూ ఇందుకు దోహదం చేశాయి. అంతక్రితం చమురు ధర అంచనా 90 డాలర్లుగా ఉంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన కఠిన విధానాన్ని సడలిస్తుండడంతో భారత్‌లోకి మూలధన నిధుల ప్రవాహం జరగనుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది.2024 జూన్ నుంచి జేపీ మోర్గాన్స్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ సూచీలో భారత బాండ్లను జత చేస్తుండడంతో, విదేశాల నుంచి రుణాలు అధికంగా రావొచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) నుంచి కూడా భారత్ ప్రయోజనం పొందొచ్చని పేర్కొంది.2023 జనవరి-నవంబరులో చమురు దిగుమతుల బిల్లు 164 బి. డాలర్లుగా నమోదైంది. 2022 ఇదే సమయంలో ఈ మొత్తం 189 బి. డాలర్లు. చమురు ధరలు 18% దిగిరావడం ఇందుకు ఉపకరించింది.సేవల వాణిజ్యం కూడా మిగులు దిశగా నమోదు కావడం కలిసొచ్చింది. అమెరికా వృద్ధిపై బలమైన అంచనాలు ఉండడంతో, సేవల ఎగుమతులు కూడా రాణిస్తాయన్న అంచనాలున్నాయి. పసిడి దిగుమతులు పెరిగినా.. చమురు దిగుమతి బిల్లు భారం తగ్గడం, సేవల ఎగుమతులు రాణిస్తున్నందున పెద్దగా ఇబ్బంది ఎదురుకాబోదు.రూపాయి.. 81కి చేరుతుందా? 'రూపాయి మారకపు విలువ తక్కువ ఊగిసలాటనే ప్రదర్శించొచ్చు. ఇతర వర్ధమాన ఆసియా దేశాల కరెన్సీలతో పోలిస్తే కాస్త వెనకబడొచ్చు. విదేశీ నిల్వలను పెంచుకోవడానికి ఆర్‌బీఐ ప్రతీ అవకాశాన్నీ వినియోగించుకోవచ్చు. వచ్చే 3-6 నెలల్లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 83-82 మధ్య కదలాడొచ్చు. ఆ తర్వాత వచ్చే 12 నెలల్లో 81కి చేరొచ్చ'ని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.

## 6% కంటే తక్కువ ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులే డివిడెండ్ ప్రకటించాలి




ముంబయి: నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి 6% కంటే తక్కువ ఉన్న బ్యాంకులను మాత్రమే డివిడెండ్ ప్రకటించేందుకు అనుమతించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మంగళవారం ప్రతిపాదించింది.2005లో సవరించిన నిబంధనల ప్రకారం.. 7% కంటే తక్కువ నికర ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులు డివిడెండ్ ప్రకటించొచ్చు. 'డివిడెండ్ ప్రకటించే ఆర్థిక సంవత్సరంలో నికర ఎన్‌పీఏలు 6% కంటే తక్కువ ఉండాలని' ఆర్‌బీఐ తాజా ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొంది. బాసెల్ 3 ప్రమాణాల అమలు, సత్వర దిద్దుబాటు చర్యల (పీసీఏ) సవరణ సందర్భంగా మార్గదర్శకాలను సమీక్షించామని ఆర్‌బీఐ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. డివిడెండ్ చెల్లింపులు చేసేందుకు ఎన్‌పీఏల వర్గీకరణ, మొండి బకాయిలపై కేటాయింపుల వంటి అంశాలను బ్యాంకు బోర్డులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.డివిడెండ్ ప్రకటించాలంటే ఒక వాణిజ్య బ్యాంక్ కనీసం 11.5% మూలధన లభ్యత కలిగి ఉండాలి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు 11.5%, పేమెంట్ బ్యాంకులు 15%, స్థానిక బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 9% చొప్పున ఉంచుకోవాలి. ఈ ముసాయిదాపై ప్రజలు తమ అభిప్రాయాలను జనవరి 31లోగా తెలపవచ్చని ఆర్‌బీఐ తెలిపింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## మొక్కజొన్న పీచుతో టీ

మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే.ఈ కాలంలో విరివిగా దొరికే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట.మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బీ2, సీ, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.కిడ్నీలను డిటాక్స్ చేసుంది.. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని చేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్లు తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నియంత్రించవచ్చు.యూరిన్ ఇన్‌ఫెక్షన్.. దీనిలో యాంటీఇన్‌ఫ్లెమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంధిని ఆరోగ్యంగా ఉంచుతుంది.షుగర్... మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్‌ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.బరువుకు... దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపంచి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా..



## ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..

ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్-3-కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.

## మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే

## కేంద్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 08: కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యకుడిగా గుండ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి, మల్లయ్య, ఉపాద్యక్షులుగా యం.యాదగిరి. ఎండి.ఆఫ్జల్, యం.కిష్టయ్య, కార్యదర్శిగా తాళ్లపల్లి నరహరి, సహాయ కార్యదర్శులుగా యం.యాదయ్య, యాదగిరి, ఎస్.యాదయ్య, కోశాదికారిగా మరకా ల చంద్రా రెడ్డి, సహాయ కోశాధికారిగా గూడ వెం కటనారయణ, కార్యవర్గ సభ్యులుగా టి.రాములు, పి.చంద్రయ్య. టి.భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వేములవాడలో ఉచిత కంటి శిబిరం "సక్సెస్"

- 110 మంది హాజరు 38 మంది ఆపరేషన్ కు ఎంపిక
- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 8 (అక్షరం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో రేకుర్తి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో వేములవాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉచితంగా ఆపరేషన్, మందులు, అద్దాలు, ఉచిత భోజనం అందించారు. మాతృశ్రీ హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 110 మందికి రక్త, కంటి పరీక్షలు చేయగా, 38 మంది ఆపరేషన్ కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తరలించి మళ్లీ తీసుకువస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇస్తామని, బోజన సౌకర్యం కూడా కల్పిస్తామని వివరించారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ నిర్వాహకులకు కృత్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో లయన్ బచ్చు వంశీకృష్ణ, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## స్థానిక ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 08(అక్షరం న్యూస్)

ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సందర్భంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో టీ తిరుపతి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోడకుంట చిన్నస్వామి సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఓటర్ లిస్టులను పరిశీలించారు అనంతరం సిపిఐ మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ ఓటర్ లిస్టులో అనేక తప్పులు ఉన్నాయని చనిపోయిన వారి పేర్లు తొలగించలేదని అదేవిధంగా వివాహం జరిగిన యువతల పేర్లు కూడా తొలగించలేదని ఈ ఓటర్ లిస్ట్ లపై అనేక అనుమానాలు ఉన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిజమైన ఓటర్ లిస్టులను సవరణ చేయాలని ఓటర్ లిస్టులపై అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు

## నిమజ్జనంకు బయలుదేరిన బ్యాంకు స్ట్రీట్ గణేశుడు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08:

గణపతి మోప్ప మోరియా నినాదాలు ఒకే రంగు దుస్తులు ధరించిన మహిళల కోలాటాల మధ్య చిన్నా పెద్దా చిందులతో సోమవారం సాయంత్రం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆధ్యాత్మికతతో కూడిన జనసాగరంగా మారింది. చవితి రోజు మండపాల్లో కొలువు దీరి... గణేష్ ఉత్సవాల్లో భాగంగా పూజలు అందుకున్న( బ్యాక్ స్ట్రీట్ ) బొజ్జ గణపయ్య సోమవారం సాయంత్రం నిమజ్జనానికి బయలుదేరగా.. భక్తిపారవశ్యం వెల్లువిరిసింది..భక్తి శ్రద్ధల మధ్య బ్యాంకు స్ట్రీట్ గణేశుని గంగమ్మ ఒడికి చేర్చారు కార్యక్రమంలో కోళ్ల సాయి, బొల్లం అజయ్ మణికంఠ, కల్పగురి హరినాథ్, బొల్లం రంజిత్, గందే ప్రదీప్ కుమార్, శాతరాశి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ లో జరిగేశాంతి ర్యాలీని జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08 లంబాడీలపై దుష్ప్రచారాలను మానుకోవాలని లంబాడీల అఖిల పక్ష కమిటీ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో అంబాడీల అఖిల పక్షం నాయకులు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ నాయక్ తో పాటు గుగులోతు కొంరెల్లి, బిక్షపతి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మాజీ ఎంపి సోయం బాబురావు సుప్రీంకోర్టులో ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా, సుప్రీం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చిం దని అన్నారు. లంబాడీలపై వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఈ నెల 9( మంగళవారం)న ఉమ్మడి వరంగల్ జిల్లా కేం ద్రంలోని అదాలత్ టాను నాయర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించే శాంతి ర్యాలీకి లంబాడీ సోదరులు అధికసంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మూడు తిరుపతి, కొర్ర శంకర్ నాయక్, సేవ్యా నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా దేశ అమ్మాజి






భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్/-మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణాల మేళా సోమవారం నిర్వహించారు.ఈ మేళా కు మండలంలోని కుదునూరు చిన్న మిడిసిలేరు తేగడ గర్ల్స్ హైస్కూల్ గవర్నమెంట్ హైస్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలోని అన్ని పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు హాజరై తాము తయారు చేసిన బోధనోపకరణాలు ప్రదర్శించారు.అన్నింటిలో ఉత్తమంగా ఉన్న భోధనోపకరణాలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి వి రమణ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు.ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పదహారు మంది నీ ఘనంగా సత్కరించారు.

## భారీ ఊరేగింపుతో ఎన్టిపిసి గుర్తింపు ఉంది అని ఎన్నికల్లో నామినేషన్ వేసిన ఐ ఎన్ టి యు సి



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 25న జరిగే ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో సోమవారం ఐఎన్టీయూసీ అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నాయకులు తమ నామినేషన్ సమర్పించారు. మధ్యాహ్నం ఎన్టిపిసి టౌన్షిప్ లోని యూనియన్ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ కార్ ర్యాలీలతో ఏడీఎం బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టిపిసి సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా నాయకత్వంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియా బిల్డింగ్ లోని ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్టిపిసి ఏజీఎం ఎన్నికల అధికారి విజయ్ కుమార్ సిగ్ధర్ కు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ నామినేషన్ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బాబర్ సలీం పాషా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని గోపాలరావు సమ్మిరెడ్డి బాధే అంజయ్య కోశాధికారి శ్రీనివాస్ బుద్ధుల రాజేశం కిషోర్ శంకర్ ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు భూముల చందర్ ప్రధాన కార్యదర్శి విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్లాంట్లోని క్యాంటీన్లో సమావేశం నిర్వహించి ఈసారి ఎన్నికల్లో గెలిచి తీరాలని బాబర్ సలీం పాషా అన్నారు. ఎన్టిపిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం ఉంచాలంటే ఐఎన్టియుసి గెలుపు అనివార్యమని ఆయన అన్నారు. అనంతరం ఉద్యోగులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు

### ఐఎన్టీయూసీలో చేరిన ఏఎస్ గౌడ్

గతంలో టిఎన్టియుసి హెచ్ఎంఎస్ లో పనిచేసిన ప్రముఖ కార్మిక నాయకుడు ఆ రెల్లి సత్యనారాయణ గౌడ్ సోమవారం ఐ.ఎన్.టి. యు సిలో చేరారు. టౌన్ షిప్ లోని యూనియన్ కార్యాలయంలో ఆయనను సెంట్రల్ ఎన్బిసి నెంబర్ బాబర్ సలీం పాషా శాలువా కప్పి ఆహ్వానించారు. గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేయాలని ఆయన ను కోరారు. ఈ సందర్భంగా మరో ఏడుగురు ఉద్యోగులు ఎన్ టి యు సి లో చేరారు.

## సోషల్ మీడియా వారియర్స్ ముందు వరుసలో ఉండాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారికి తెలిసేలా సోషల్ మీడియా వారియర్స్ పని చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి ఏదునూరి భరత్ అధ్యక్షత వహించగా, రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి హజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసే కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ ముందువరుసలో ఉండాలని సూచించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, అయితా జయరాములు, మేకల నరేందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, ఇబ్రహీం పాష, నీలం యు వరాజ్. రాపోలు చరణ్ రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 08: మండల పరిషత్, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్లు, పోలింగ్ కేం ద్రాల తుది జాబితాను ఈ నెల 10న విడుదల చేస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి శ్రీనివాసులు తెలి పార్చు, మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్లోని 15 ఎంపీటీసీల పరిధిలో గల ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల జాబితాలను అప్డేట్ చేస్తున్నామన్నారు. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, ఓటర్ల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 9న పరిష్కరించి, 10న తుది ఓటరు జాబితాలను మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో సూపరింటెండెంట్ రమేష్ కాంగ్రెస్ ప్రతినిధులు మేకల నరేందర్. గుగులోతు కొంరెల్లి, టిడీపీ మండల అధ్యక్షుడు బొక్క రాంచంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

- సంగం వెంకట పుల్లయ్య
- మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భద్రాచలం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్: గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోజు రోజుకి పర్యావరణం దెబ్బ తింటుందని, అడవులు తగ్గి పోయి, వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని, దీనికి కారణం మనిషి స్వార్థమే అన్నారు.గ్రీన్ భద్రాద్రి సంస్థ గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని హారంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికే సొంతం అని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని తన యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీ జి.యస్. శంకర రావు, బోగాల శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు,మువ్వా దమయంతి, కుంచాల రాజారామ్, అడబాల వెంకటేశ్వరరావు, రాసమళ్ళ రాము, ఏ. రామిరెడ్డి, ప్రియాంక, సురేష్, భాస్కర్, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కేసులలో పట్టుబడిన 06 వాహనాలు సెప్టెంబర్ 10న వేలం....

- ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ : వివిధ కేసులలో పట్టుబడిన 06 వాహనాలను సెప్టెంబర్ 10న ఉదయం 11.00 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హీరో హోండా ప్యాషన్ ప్రో, హోండా షైన్ సిబి 125, హీరో స్ప్లెండర్ ప్లస్, కెటిఎమ్ బైక్, హెచ్ఎఫ్ డీలక్స్, రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం సెప్టెంబర్ 10న ఉదయం 11.00 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మధ్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి

## సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి ప్రధమ వర్ధంతి సభ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8 /అక్షరం న్యూస్ : దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలను నిర్మించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో 11వ వార్డ్ సిపిఐఎం కమిటీ ఆధ్వర్యంలో మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినట్టిన నాటి నుండి జీఎస్టీ పేరుతో ప్రజలపై భారాలు మోపి ఇప్పుడు వాటిని సవరిస్తున్నాం అనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు లక్షల కోట్ల ధనాన్ని జిఎస్టి రూపంలో ప్రజల రక్తాన్ని పిలిచి వసూలు చేసి అంబానీ అదాని సంస్థలకు దోచిపెట్టారని ఆరోపించారు. అడ్డదారిలో దోచుకుంటూ ప్రజలకు తెలియకుండా మతం మత్తు చల్లి ప్రజలలో మధ్య చీలికలను సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాట్లు సీతారాం ఏచూరి కీలకంగా వ్యవహరించారని అటువంటి మహానాయకుడు మన మధ్యన లేనప్పటికీ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కేంద్రం బాటలోనే రాష్ట్ర సర్కారు సైతం పయనిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. రైతులకు యూరియా కూడా సరిగ్గా అందించలేని పాలకులు రైతులను ఎలా ఉద్ధరిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా మాస్ లైన్ కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక సమస్య పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహిస్తున్నామని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలను రూపొందిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీనియర్ సభ్యులు రౌతు గణపతమ్మ పిలక శివకుమారి పూలమాల వేసి నివాళులు అర్పించగా పట్టణ కార్యదర్శి కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి సభ్యులు సావిత్రమ్మ స్వరూప సూరమ్మ వెంకటేశ్వరరావు కుమారి లక్ష్మి సరోజ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే లను కలిసిన ఎటపాక వైఎస్సార్ సీపీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్: వరద ముంపు పర్యటనలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్సీ ని, మాజీ ఎమ్మెల్యే! ని కలిసిన ఎటపాక వైఎస్సార్ సీపీ నాయకులు.ఎడ్డపాక: రాష్ట్రంలో విపరీతంగా కురిసిన వర్షాల కారణంగా గోదావరి వరదలు వచ్చి ముంపు ప్రాంతాలను ముంచడం జరిగింది. ముంపు ప్రాంతానికి గురైనటువంటి ప్రజలను మరియు అక్కడ ఉన్న వరదల వలన నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించడానికి వచ్చి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని ఈ సందర్భంగా విలీన మండలాల ప్రజలకు ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు వి ఆర్ పురం మండలంలో విస్తృత పర్యటన చేసే క్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ధనలక్ష్మి ని కలిసి ఎటపాక మండలంలో ఉన్నటువంటి పలు సమస్యలను వివరించి వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు కురినాల వెంకటేశ్వర్లు ( బుజ్జి) వైఎస్ఆర్సిపి మండల నాయకులు గుండాల ఉపసర్పంచ్ తోట శశికుమార్, వైఎస్ఆర్సిపి మండల యువజన నాయకులు ముత్తి బోయిన రాము, మండల సోషల్ మీడియా మై సాక్షి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడించిన భద్రాచలం ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ యం యం ఎస్, సి పి హెచ్ పి ఎస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం,/ సెప్టెంబర్ 08/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల భాగంగా వృద్ధులకు 4000 దివ్యాంగులకు 6000 పెంచుతామని ఎన్నికల హామీలు ప్రకటన చేసిండు 22 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీటి పై నోరు మెదపకపోవడంతో ఈరోజు తెలంగాణలో అన్ని కలెక్టరేట్ వద్ద ధర్నాకి ఇలాంటి మంచాన ఉన్న వృద్ధులు దేక్కుంటూ వచ్చారంటే ఇక మీ ప్రభుత్వం దగ్గరపడడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంటది ఇలాంటి లక్షలదిమంది కి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవడానికి తక్షణమే మీరు పెంచుతానన్న ఆసరా పెన్షన్లను పెంచండి లేదంటే మిమ్మల్ని త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడియ్యడానికి లక్షలాదిమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉన్నారు ఇంకా సిగ్గు తెచ్చుకోవాల్సిన మాట ఏంటంటే రోడ్డు మీదకు వచ్చే లక్షలదిమంది వృద్ధులు వికలాంగులు ధర్నా చేస్తుంటే వీరికి బిఆర్ఎస్ గాని సిపిఐ సిపిఎం మిగతా హెూమపక్ష పార్టీలు మద్దతు తెలగ పోవడం మీరు సిగ్గుపడాల్సిన విషయం కొంచెం మరొకసారి మీ ఆత్మ పరిశీలన చేసుకోండి

## ప్రజావాణి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పౌర-కేంద్రీకృత పాలనను పటిష్టం చేయడానికి, మండల ప్రజావాణి కార్యక్రమం 08.09.2025న నిర్వహించబడింది. ఇకపై ప్రతీ సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు భద్రాచలం డివిజన్‌లోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ఇది జరుగుతుంది. గ్రామాలకు దగ్గరగా సమస్యల పరిష్కార వేదికను తీసుకురావడం ద్వారా, గ్రామస్థులు తమ సమస్యల పరిష్కారం కోసం సబ్-డివిజన్ లేదా జిల్లా ప్రధాన కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం ఉండదు. మండల స్థాయిలో పరిష్కరించగల సమస్యల కోసం ప్రజలు అక్కడి వరకు ప్రయాణించాల్సిన పనిలేదు.ఈ కార్యక్రమంలో, మండల స్థాయి అధికారులు అందరూ ఒకే చోట కూర్చొని ఫిర్యాదులను స్వీకరిస్తారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తారు. వెంటనే పరిష్కరించలేని వాటికి, గడువు నిర్దేశించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. అవసరమైన వాటిని నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులకు పంపిస్తారు.మండల స్థాయిలో లభించిన పరిష్కారం పట్ల సంతృప్తి చెందకపోతే, పౌరులు ఉన్నతాధికారులను సంప్రదించవచ్చు.ఈ మండల ప్రజావాణి కార్యక్రమం పౌరులకు సౌలభ్యాన్ని అందిస్తుంది, వారి ప్రయాణ సమయాన్ని, ఖర్చులను తగ్గిస్తుంది. అంతేకాక, సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తుంది. వృద్ధులు మరియు దివ్యాంగులకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

## మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన.





మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్ :-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం,ఇనుగుర్తి మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపిణీని స్వయంగా పరిస్థితిని పరిశీలిస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని అన్నారు. క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కె.జి.బి.విని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి నాణ్యమైన వంట పదార్థాలతో విద్యార్థులకు వంట వండి పెట్టాలని అన్నారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కేసముద్రం, ఇనుగుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.కేసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించలన్నారు.ఇట్టి తనిఖీ లో మండలాల ప్రత్యేక అధికారులు, వైద్యాదికారులు, తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన ఆటో యూనియన్.



మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 9/అక్షరం న్యూస్:- కేసముద్రం మండలం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ జిల్లా ఉత్తమ అవార్డుగా ఎంపికైన సందర్భంగా సోమవారం పాఠశాలల్లో ఘనంగా సన్మానం చేసిన అటు యూనియన్ సభ్యులు సార్ వచ్చిన అనతి కాలంలోనే అనేక సమస్యలను ఎదుర్కొంటూ, విద్యార్థుల సంఖ్యను పెంచి అందరితో మమేకమై కలిసిపోతూ అందరి సలహా మేరకు పాఠశాలను సన్మార్గంలో నడిపిస్తున్న ప్రిన్సిపాల్ కు జిల్లా,ఉత్తమ ఉపాధ్యాయ, అవార్డు రావడం హర్షించదగిన విషయం, అని కొనియాడారు.కొండబోయినఅశోక్, కళ్లెంశ్రీనివాస్, కొడేటి దినేష్, బేతు అశోక్, వీణవంక వెంకటేశ్వర్లు, ఎండి గుంశాలి, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుటుంబానికి జేపసీ చైర్మన్ డోలి - చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ.





మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 8//అక్షరంన్యూస్ :-మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రామ నర్సమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి శ్రీనివాస్ కి మనోధైర్యాన్ని కల్పించారు మహబూబాబాద్ జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ మరియు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ కార్యక్రమంలోలి ఏబీఎన్ నవాబ్,అశోక్,గుణగంటి మోహన్, చాగంటి శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లెక్చరర్ కి సన్మానం




భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్/ఱ-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ నందికొండ వెంకన్నకు లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ లెక్చరర్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ లెక్చరర్ అవార్డు ను అందుకున్న నందికొండ వెంకన్నను నేడు ప్రిన్సిపల్ నరేంద్ర మరియు తోటి లెక్చరర్స్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శెట్టి ప్రసాద్ అమృత రావు కృష్ణ కారం కృష్ణమోహన్ కొండలరావు భద్రం ప్రభాకర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన.సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 8/ అక్షరం న్యూస్ : తొమ్మిది రోజులపాటు వినాయక నవరాత్రులు జరుపుకొని భద్రాచలంలోని గోదావరిలో నిమజ్జనానికి వినాయక ప్రతిమలు వివిధ జిల్లాల నుండి వస్తూనే ఉన్నాయని రేపటి వరకు నిమజ్జన కార్యక్రమం పూర్తి అవుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు.

సోమవారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భద్రాచలం గోదావరిలో వినాయక ప్రతిమలు నిమజ్జనం చేయడానికి రావడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సహాయంతో భక్త మండల్ లకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం చేయడం జరిగిందని, కానీ 20 అడుగుల పైన ఉన్న వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులకు సూచించారు. విగ్రహాలను క్రేన్ సహాయంతో తీసేటప్పుడు భక్తులు గాని చూడడానికి వచ్చే ప్రజలు గాని ఎవరూ ఉండకూడదని చాలా జాగ్రత్తగా వారి వాహనాలలో నుంచి తీసి మెల్లగా గోదావరిలో నిమజ్జనం చేయాలని అన్నారు. వినాయక భక్తమండలి సభ్యులు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి అతి భారీ వినాయక ప్రతిమలను సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, ఇరిగేషన్ డిఇ మధు, ఏఈ వెంకటేశం, ఎన్ వి ఐ వెంకట పుల్లయ్య, జిపిఈఓ శ్రీనివాస్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన చందుపట్ల తిరుపతిరెడ్డి

### శాలువాతో సత్కరించి మెమొంట అందజేసిన జిల్లా కలెక్టర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్-పోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా విద్యాధికారి మాధవి లు శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# రాబోయే 2 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపెల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -08 అక్షరం న్యూస్

రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం కురిసే అవకాశం ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో సెప్టెంబర్ 8 ,9 తేదీలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వర్షాలు కురిసే అవకాశం ఉందని, పెద్దపల్లి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడం జరిగిందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బీఎంఎస్ నామినేషన్ పత్రాల సమర్పణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండం%-%తెలంగాణ ప్రాజెక్టులో గుర్తింపు యూనియన్ ఎన్నికలు 2025 సెప్టెంబర్ 25న జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంగ్ అనుబంధం గల ఎన్టిపిసిభారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు.2025 సెప్టెంబర్ 8వ తేదీ మధ్యాహ్నం 12:15 గంటలకు, ఎన్నికల అధికారి మరియు అదనపు జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) శ్రీ బిజయ్ కుమార్ సిగ్దర్ కి యూనియన్ తరఫున నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎన్.సాగర్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గొల్ల తో పాటు వారి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. నామినేషన్ సమర్పణ కార్యక్రమం ఉత్సాహంగా, విశ్వాసపూర్వక వాతావరణంలో జరిగింది. ముందుగా టౌన్షిప్ లోని బిఎంఎస్ కార్యాలయం నుంచి కార్యకర్తలు నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కేడియం బిల్డింగ్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.

బీఎంఎస్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ %-% "కార్మిక హక్కుల రక్షణ, పారదర్శక పాలన, అభివృద్ధి%-%సంక్షేమాలు మా ప్రధాన అజెండా. ఈ ఎన్నికల్లో కార్మికుల నమ్మకం, ఆశీస్సులు మాతో ఉంటాయి" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఉపయోగం లేని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను రద్దు చేయాలి

- ప్రైవేటు పాఠశాలల్లో మాదిరిగా ఉపాధ్యాయులను బోధన అభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం చేయాలి
- విద్యార్థుల నమోదు విషయంలో ప్రైవేటు పాఠశాలలతో పోల్చిచూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పరిశీలించాలి
- ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలి
- ప్రతి పాఠశాలలో ఆన్లైన్ సేవల కోసం ప్రత్యేక ఉద్యోగిని నియమించాలి
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్



మహబూబాబాద్ /కేసముద్రం/సెప్టెంబర్ 8/అక్షరం న్యూస్ :-ఉపాధ్యాయులను బోధనాభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం చేయాలని, బోధనాభ్యసన ప్రక్రియకు విఘాతం కలిగించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, ఏ ఇతర శిక్షణ కార్యక్రమాలు ఏవీ నిర్వహించరాదని వాటిని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలల పని దినాల్లో ఎలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించవద్దని కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు మొదటిరోజు స్కూల్లో ఉండే సగం మంది రెండో రోజు మిగతా సగం మంది ఉపాధ్యాయులు హాజరు కావాల్సి ఉంటుందని, ఇలా సగం మంది ఉపాధ్యాయులు సమావేశాలకు హాజరైతే పాఠశాలల్లో విద్యాబోధన సవ్యంగా ఎలా సాగుతుందని ఈ రెండు రోజులు వృధా అయినట్లేనని,అంటే సంవత్సరానికి ఇరవై రోజులు వృధా అయినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాదు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే పాఠశాలల్లో, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యా బోధన పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.పోనీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అంటే అది కూడా లేదని ఆయన అన్నారు.ఇవే కాదు పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతి వివరాలను ఆన్లైన్ చేసే బాధ్యత కూడా ఉపాధ్యాయులకే అప్పగించడం వలన దీని ప్రభావం విద్యార్థుల చదువుపై ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం బోధనాభ్యసన ప్రక్రియకు మాత్రమే పరిమితం అయితే విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు సాధించడం పెద్ద కష్టమేమీ కాదని ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.విద్యార్థుల నమోదు ప్రైవేటు పాఠశాలలో అధికంగా ఉందని,ప్రభుత్వ పాఠశాలలో తక్కువగా ఉందని పోల్చి చూస్తున్న ముఖ్యమంత్రి ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విద్యాబోధన తప్ప వేరే బోధినేతర పనులు ఏమి ఉండవనే విషయాన్ని కూడా గమనించాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల విషయానికొస్తే బోధనేతర కార్యక్రమాలు అధికంగా ఉంటాయనే విషయం ముఖ్యమంత్రికి తెలియదా..??? అని విస్మయం వ్యక్తం చేశారు.పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేని ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వం లేదని కానీ చిత్తశుద్ధి మాత్రమే లోపించిందని అన్నారు.కావున ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఉపాధ్యాయులను తరగతి గదిలో బోధనకు మాత్రమే అంకితం అయ్యేలాగా తగిన కార్యాచరణ రూపొందించాలని, బోధనేతర కార్యక్రమాల కోసం మరో ఉద్యోగిని ప్రతి పాఠశాలలో నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అప్పాల నాగరాజు, వెల్దండి సతీష్, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.

# మన నేత్రాలకు మరో జన్మ..!

- ఒకరి నేత్రాలు.. ఇద్దరు అంధులకు వెలుగులు
- సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నరేందర్
- నేత్రదాన పక్షోత్సవాల ముగింపులో మెడికోలకు అవగాహన
- సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడిన ప్రతినిధులు




జ్యోతినగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మరణించినా.. మన నేత్రాలకు మరో జన్మను పొందే అవకాశం ఉంటుందని, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ అన్నారు. నేత్రదానం పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని సోమవారం సిమ్స్ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ... నేత్రదాన మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ స్వతహాగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేత్రదానాన్ని గొప్ప దానంగా అభివర్ణించిన వైస్ ప్రిన్సిపాల్.. సొసైటీకి మనమిచ్చే అత్యున్నత కానుకల్లో నేత్రదానం ఒకటన్నారు. నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇప్పుడిప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోందని తెలిపారు. నేత్ర అవయవ శరీర దానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సదాశయం ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా అభినందించారు. మెడికల్ స్టూడెంట్స్ నేత్రదానం ఆవశ్యకతపై అవగాహన పొందాలని సూచించారు. సదాశియ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారానే మెడికల్ కాలేజీ విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం పలు పార్థివ దేహాలను దానం చేయించారని కొనియాడారు. జీజీహెచ్ ఆర్ఎంఓ దండే రాజు, అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ డాక్టర్ ఓబులేష్ మాట్లాడుతూ... నేత్రదానంకు ముందుకు వచ్చే వారితోపాటు మరణించిన వారి నేత్రాలను విషాదంలో కూడా దానం చేసిన కుటుంబాల త్యాగం గొప్పదని కొనియాడారు. తన మరణానంతరం కూడా నేత్రదానం చేస్తానని అప్తమాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపికృష్ణ ఎప్పటికప్పుడు వేదికపై ప్రకటించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మాట్లాడుతూ... 2008 నుంచి ఇప్పటి వరకు సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషికి ప్రజల్లో చాలా అవగాహన వచ్చిందన్నారు. ఇప్పటివరకు మరణించిన సుమారు 1,535 మంది నేత్ర దానం, 90 మంది అవయవ దానం, 152 మంది శరీర దానాలు చేసినట్లు వివరించారు. పక్క రాష్ట్రాలు అవయవ దానాలపై అందిస్తున్న కృషి తరహాలోనే, తెలంగాణ ప్రభుత్వం కూడా స్పందించి అవయవ దానాలు చేసిన కుటుంబాలను గౌరవించి, అవయవ దాతకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మరణించిన వారి కార్నియాలను సేకరించే విధానం, కార్నియాలను నిల్వ చేసే పద్ధతిపై ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దేశంలోనే అత్యధికంగా 50వేల కార్నియాలను ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సంస్థ గిన్నిస్ రికార్డ్ స్వంతం చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మెడికోలకు కరపత్రాలను, డోనర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మిట్ట సత్యం, మిట్టపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 08 అక్షరం న్యూస్

పెద్దాపూర్ గ్రామైక్య సంఘం కు ప్రత్యేక అభినందనలు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం పెద్దాపూర్ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు డి.విజయ ను అభినందించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సెప్టెంబర్ 5 హైదరాబాద్ శిల్పారామం లో జరిగిన గురుపూజ మహోత్సవం కార్యక్రమంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రశంస పత్రాలు సన్మానం చేయడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహ గ్రామైక్య డి. విజయ ను సీఎం సన్మానించారు.

అతి తక్కువ సమయంలో ఆదర్శ పాఠశాలను ఆధునికరించడం, 2024 లోనే జిల్లాలోని అత్యధికంగా ధాన్యం సేకరించడంతో గడువులోగా స్కూల్ యూనిఫామ్ అందజేయడం సంక్షేమ పథకాల అమలు వనమహోత్సవం అక్షరాస్యతలు చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు విజయకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం అందించిందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన మహిళా సంఘం ప్రతినిధికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ కాలిందిని, అడిషనల్ డి.ఆర్డి.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

**ఆర్‌టి 76 సినిమాకు అప్పుడే ఓటిటి రైట్స్**




బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు మాస్ మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది అక్టోబరు 31న రిలీజ్ కు రెడీ అవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్స్ట్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ ÷-టసైల్ కామెడీ, కిషోర్ టేకింగ్ లో ఉండే ఎమోషన్స్ తో కలగలిపి పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాగా రాబోతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది. ప్రముఖ ఓటీటీ- నిర్మాణ సంస్థ జీ5 రవితేజ - కిషోర్ తిరుమల సినిమా ఓటీటీ- రైట్స్ తో పాటు-శాటిలైట్ రైట్స్ ను కూడా కొనుగోలు చేసింది. ఇంకా -టైటిల్ కూడా అధికారకంగా ప్రకటించని సినిమా ఓటీటీ- రైట్స్ అమ్ముడయ్యాయి అంటే జాక్ పాట్ అనే చెప్పాలి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ నెలాఖరుకు మొత్తం వర్క్ కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నఈ సినిమాలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్ తో ÷ూరు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు.

# దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ భారీ విజయం

- 342 పరుగుల తేడాతో విక్టరీ
- ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్?ల్లో అతిపెద్ద విజయం




సౌతాంప్టన్‌లో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లాండ్ టీమ్? అద్భుత ప్రదర్శన చేసింది. దక్షిణాఫ్రికాపై 342 పరుగుల తేడాతో గెలిచి ఇంటర్నేషనల్ వన్డే మ్యాచ్?ల్లో అతిపెద్ద విజయం సాధించింది. ఈ విజయంతో 2023లో భారత్ శ్రీలంకపై నమోదు చేసిన 317 పరుగుల రికార్డును ఇంగ్లాండ్ చెరిపేసింది. అంతేకాదు ఈ మ్యాచ్? కారణంగా రికార్డుల మోత మోగిపోయాయి. ఆరంభంలో జేమీ స్మిత్ (62), బెన్ డకెట్ (31) వేగంగా రన్స్ చేశారు. ఆ తర్వాత జోరూట్, జెకబ్ బెతెల్ జత కట్టి 182 పరుగుల భాగస్వామ్యం అందించారు. 21 ఏళ్ల బెతెల్ (110) తన తొలి శతకం నమోదు చేసి రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. రూట్ తన 19వ సెంచరీ (106) సాధించాడు. చివర్లో జోస్ బట్లర్ (62 నాటౌట్, 32 బంతుల్లో) దుమ్మురేపడంతో ఇంగ్లండ్ 414 పరుగులు సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు 414 పరుగులు చేసింది. జేమీ స్మిత్ వేగవంతమైన అర్ధశతకం సాధించగా, బెన్ డకెట్ కూడా మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత జో రూట్, జెకబ్ బెతెల్ కలిసి 182 పరుగులు తీశారు. రూట్ తన 19వ సెంచరీని నమోదు చేయగా, 21 ఏళ్ల బెతెల్ తన తొలి అంతర్జాతీయ శతకంతో రెండో అతి పిన్న వయస్కుడైన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు. చివర్లో జోస్ బట్లర్ 32 బంతుల్లో 62 పరుగులు చేసి జట్టు స్కోరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాడు. భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా పూర్తిగా కుప్పకూలింది. కెప్టెన్ బవుమా గాయంతో ఆడలేకపోవడం జట్టుకు పెద్ద మైనస్? అయ్యింది. ఆర్చర్, కార్స్ మెరుపు బంతులకు టాప్ ఆర్డర్ బోల్తా కొట్టగా, అదిల్ రషీద్ స్పిన్‌తో టెయిల్‌ఎండర్లను చిత్తు చేశాడు. మొత్తం మీద దక్షిణాఫ్రికా 72 పరుగులకే ఆలౌటై తమ రెండో కనిష్ఠ స్కోరు నమోదు చేసింది. సిరీస్‌ను 2%-%1తో దక్షిణాఫ్రికా గెలిచినా, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చారిత్రక విజయం సాధించింది. ఈ భారీ విజయంపై అభిమానులు సోషల్ మీడియాలో తమదైన రీతిలో కామెంట్స్ పెడుతున్నారు. ఈ ఘనవిజయం తర్వాత అభిమానులు 'జో రూట్ క్లాస్ తిరిగి వెలుగుచూసింది', 'జెకబ్ బెతెల్ భవిష్యత్ స్టార్', 'జోఫ్రా ఆర్చర్ ఆగ్రహం చూడటానికి మజాగా ఉంది' అంటూ కామెంట్లు చేశారు.

# ఆసియా కప్ 2025 టోర్నీకిగా అంతా సిద్ధం

**యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్**

గత రెండు నెలలుగా ధనాధన్ బ్యాటింగ్ కోసం వేచి చూస్తున్న అభిమానుల నిరీక్షణకు తెరపడే సమయం ఆసన్నమైంది. ఐపీఎల్ 2025 సీజన్ ముగింపుతో మూగబోయిన బ్యాట్లు.. ఇక సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్నాయి. అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నీకి మంగళవారం తెరలేవనుంది.యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ నెల ఆసాంతం జరగనున్న ఈ టోర్నీ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజా అందివ్వనుంది. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. అఫ్గానిస్థాన్ ఇక్కడ ట్రై సిరీస్ కూడా ఆడింది. ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో ఓడినా.. లీగ్ దశలో ఆ జట్టును ఓడించింది. భారత్ తర్వాత పటిష్ఠంగా కనిపిస్తోంది. ఆసియాలో భారత్ తర్వాత తామే అత్యంత పటిష్ఠమైన జట్టుగా నిరూపించుకునేందుకు ఈ టోర్నీని ఉపయోగించుకోవాలని అఫ్గాన్ భావిస్తోంది. హాంగ్ కాంగ్‌తో పోరులో అఫ్గాన్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ సునాయస విజయాన్నందుకుంటుంది. మరోవైపు హాంగ్ కాంగ్ మూడో సారి ఆసియా కప్ బరిలోకి దిగుతోంది. కానీ అఫ్గాన్‌కు పోటీనిచ్చే సామర్థ్యం అయితే హాంగ్ కాంగ్‌కు లేదు.

**అఫ్గానిస్థాన్ జట్టు:**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్వీష్ రసూలి, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రెహమాన్, అల్లా ఘజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్హక్ ఫరూఖీ.

**హాంగ్ కాంగ్ జట్టు:**

యాసిమ్ ముర్తాజా (కెప్టెన్), బాబర్ హయాత్, జీషాన్ అలీ, నియాజకత్ ఖాన్ మహ్మద్, నస్రుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రథ్, కల్హాన్ మార్క్ చల్లు, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఐజాజ్ ఖాన్, అతీక్ ఉల్ రెహ్మాన్ ఇక్బాల్, కించిత్ షా, ఆదిల్ మెహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, ఘజాన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్.


## టీమిండియాకు షాకింగ్ ఓటమి ఇచ్చేందుకు తొడకొట్టిన పసికూన..?




ఆసియా కప్ 2025లో మరోట్రోఫీ గెలిచేందుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. టోర్నమెంట్ మంగళవారం (సెప్టెంబర్ 9) ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక రోజు అంటే బుధవారం నాడు భారత జట్టు తన మొదటి మ్యాచ్‌ను యూఏఈ తో ఆడనుంది. 14వ తేదీన, పాకిస్తాన్ తో, 19వ తేదీన ఒమన్ తో తలపడనుంది. టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలుచుకునేందుకు భారత జట్టు ఓ బలమైన పోటీదారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగితంపై మిగతా జట్లు జట్లు బలహీనంగా కనిపిస్తున్నాయి. కానీ క్రికెట్‌లో ఎప్పుడైనా అపజయాలు జరగవచ్చు. ముఖ్యంగా దిగ్గజ జట్లకు కూడా ఊహించని షాక్ తగలవచ్చు. ఇప్పటికే ఇలాంటి ఓటముల బారిన పడిన జట్లు కూడా ఉన్నాయి. ఓమన్ ఆల్ రౌండర్ సుఫియాన్ మహమూద్ తన జట్టు ఆసియా కప్‌లో కొన్ని ఆటుపోట్లను సృష్టించగలదని నమ్ముతున్నాడు. ఆసియా కప్‌లో తొలిసారి పాల్గొంటున్న ఓమన్ జట్టు సెప్టెంబర్ 12న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఓమన్ సెప్టెంబర్ 15న యూఏఈతో, సెప్టెంబర్ 20న భారత్‌తో తలపడనుంది. మహమూద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన జట్టు ప్రత్యర్థులకు సమస్యలు సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. "ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడుతున్నప్పుడు, నిర్భయంగా ఉండాలి. ఎందుకంటే కోల్పోవడానికి ఏమీ లేదు. మీ ప్రతిభను ప్రదర్శించడానికి, మీరు భయాన్ని అధిగమించాలి. మనం ప్రస్తుతం ఆడుతున్నట్లుగా, మంచి క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, మనం నిరాశను కూడా ఎదుర్కోగలమని నేను నమ్ముతున్నాను. ఇది ఒక పెద్ద ప్రకటనలా అనిపించవచ్చు, కానీ ఈ టోర్నమెంట్‌లో మేం బలమైన ప్రభావాన్ని చూపగలమని నాకు పూర్తిగా నమ్మకం ఉంది" అని ఆయన అన్నారు. గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్ తర్వాత ఓమన్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్ట్ వివాదాల కారణంగా వారి మొదటి ఎంపిక ఆటగాళ్లలో ఎక్కువ మంది అందుబాటులో లేరు. కాబట్టి, ఆసియా కప్‌లో ఓమన్ రెండవ శ్రేణి జట్టును కలిగి ఉంటుంది. ఈ టోర్నమెంట్ వారికి చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్ వంటి భారీ జట్లతో మ్యాచ్‌లు ఆడాలని మహమూద్ నొక్కి చెప్పుకొచ్చాడు. ఆసియా కప్ గురించి ఓమన్ కెప్టెన్ జితేంద్ర సింగ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు. ఇది తనకు భారతదేశంలోని కొంతమంది అత్యుత్తమ స్టార్లతో సంభాషించే అవకాశాన్ని ఇస్తుంది. గత సంవత్సరం పురుషుల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో అభిషేక్ శర్మతో ఆడాడు. శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్‌లను మళ్ళీ కలవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఆటగాళ్లతో సంభాషించాలని, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని, వారు తమ ప్రణాళికలను ఎలా సిద్ధం చేస్తారో, అమలు చేస్తారో తెలుసుకోవాలని కోరుకుంటున్నానని జితేంద్ర సింగ్ అన్నాడు.

# 2025 యూఎస్ ఓపెన్ విజేతగా అల్కరాజ్

- రూ.44 కోట్ల ప్రైజ్? మనీ సొంతం
- రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం
- జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్



యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్?ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్?కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది. అయితే, ప్రైజ్ మనీలో ఇంత పెరుగుదల ఎందుకు? అల్కరాస్?కు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వచ్చింది?అయితే ప్రైజ్? మనీ పెరుగుదలకు కారణం టోర్నమెంట్ ప్రారంభానికి ముందే ప్రైజ్ మనీని పెంచడం. గత సంవత్సరం వరకు యూఎస్ ఓపెన్‌లో విజేతకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు 31.74 కోట్ల రూపాయలు) లభించేవి. కానీ 2025లో ఈ ప్రైజ్ మనీని 39 శాతం పెంచి 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్ల రూపాయలు) చేశారు. అల్కరాస్?కు ఈ భారీ మొత్తమే లభించింది. రన్నరప్ అయిన యానిక్ సిన్నర్‌కు దానిలో సగం అంటే, సుమారు 22 కోట్ల రూపాయలు లభించాయి. విజయం అనంతరం అల్కరాస్ మాట్లాడుతూ %-% 'నేను ఇప్పుడు నా కుటుంబం కంటే సిన్నర్‌ను ఎక్కువగా చూస్తున్నాను. అతనితో కోర్ట్, లాకర్‌రూమ్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది' అని నవ్వుతూ అన్నాడు. తన శిష్యుడు అద్భుతంగా ఆడాడని కోచ్ జువాన్ కార్లోస్ ఫెర్రెరో ప్రశంసించగా, అల్కరాజ్ కూడా 'నేను పర్ఫెక్ట్‌గా ఆడాను. సిన్నర్‌ను ఓడించాలంటే ఇలాగే ఆడాలి' అని వ్యాఖ్యానించాడు.సిన్నర్ మాత్రం 'అతను నన్ను మించిపోయాడు. నేను చేయగలిగినంత చేశాను కానీ అతను కీలక సమయాల్లో తన స్థాయిని పెంచుకున్నాడు' అని అన్నాడు.అల్కరాజస్ ప్రతి అద్భుత షాట్‌కి ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఒక అద్భుత వాలీ తర్వాత అల్కరాజ్ కూడా స్వయంగా 'వావ్!' అంటూ చిరునవ్వు చిందించాడు. మరోసారి చేసిన ఓవర్‌హెడ్ స్మాష్ స్టేడియంలో హోరెత్తించింది. సిన్నర్ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ రాకెట్‌ను నేలపైకి విసరడం, నిరాశ చూపించడం కనిపించింది. మొత్తంగా, గత రెండు సీజన్లలో సిన్నర్ ఇతర ఆటగాళ్లపై 109-4 రికార్డు ఉన్నా, అల్కరాజ్‌పై మాత్రం 1-7 వెనుకబడి ఉన్నాడు. వింబుల్డన్‌లో ఓడిన తర్వాత, యూఎస్ ఓపెన్‌లో గెలిచి 'నా కెరీర్‌లోనే అత్యుత్తమ టోర్నమెంట్ ఇది' అని అల్కరాస్ ఆనందం వ్యక్తం చేశాడు.

## చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

**కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్**

ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతు న్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609